
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
28 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి సర్కార్ చక్క చక్క పావులు కదుపుతోంది. ప్రపంచ , ఆసియా అభివృద్ధి బ్యాంక్ వేల కోట్లు రుణం ఇవ్వటానికి ముందుకు రావడంతో రాజధానిలో పలు నిర్మాణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమరావతి రాజధాని ప్రాంతంలో దట్టంగా అల్లుకుపోయిన మొక్కల్ని తొలగించారు. తాత్కాలిక రాజధాని నిర్మాణాల స్థానంలో శాశ్వత భవనాలు ఏర్పడి చేయడానికి ప్రభుత్వం సకల సన్నాహాలు చేస్తోంది . ఐదేళ్ల క్రితం నిలిచిపోయిన పనులకు టెండర్లు పిలవబోతోంది. భవనాల నిర్మాణ పునాదుల్లో నిలిచిపోయిన నీటిని పూర్తిగా తోడించి వేస్తోంది. జనవరి నుంచి పనులు మొదలు పెట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# చకచకా అమరావతి..!

**చకచకా అమరావతి..!**

- టెండర్లు పిలుస్తున్న ప్రభుత్వం
- శాశ్వత భవనాల నిర్మాణానికి అడుగులు
- ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకులు.
- నుండి రూ 15 వేల కోట్ల రుణం
- జనవరి నుంచి పనులు ప్రారంభం

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఐదేళ్ల క్రితం నిలిచిన నిర్మాణ పనులు మళ్లీ మొదలుపెట్టేందుకు టెండర్లు పిలుస్తున్న ప్రభుత్వం.. పనులు చేపట్టేందుకు అనువుగా పునాదుల్లో నిలిచిన నీళ్లను తోడే ప్రక్రియను స్టార్ట్ చేసింది. గత రెండు రోజులుగా ఐకానిక్ టవర్ల పునాదుల్లో నిలిచిన నీటిని భారీ పంపు సెట్లతో తోడుతున్నారు. 2019కి ముందు తాత్కాలిక భవనాలను నిర్మించిన చంద్రబాబు ప్రభుత్వం.. ఇప్పుడు రాజధానిలో శాశ్వత భవనాల నిర్మాణానికి చకచకా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టులు తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వంలో శాశ్వత భవన నిర్మాణాలు కొనసాగించి ఉంటే ఈ పాటికే పూర్తయ్యేవి. కానీ, వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతిలో శాశ్వత భవనాల నిర్మాణాన్ని నిలిపేసింది. జూన్ లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ రాజధాని పనులపై ఫోకస్ చేసింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్లు రుణం తీసుకుంది. ఈ నిధులతో జనవరి నుంచి పనులు మొదలుపెట్టాల్సివుంది. ముందుగా రాజధానిలోని సచివాలయం కోసం నిర్మిస్తున్న ఐదు ఐకానిక్ టవర్ పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో గతంలో ర్యాఫ్ట్ ఫౌండేషన్ వేసిన ఐకానిక్ టవర్ల వద్ద నిలిచిన నీటిని తోడుతున్నారు. అమరావతిలో శాశ్వత సచివాలయాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించాలని భావించిన టీడీపీ ప్రభుత్వం ఐదు టవర్లు నిర్మించాలని ప్రతిపాదించింది. ఒక్కో టవర్లో 40 నుంచి 50 అంతస్తులు మిగతా 3వ పేజీలో

# జిల్లాలో పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

**జిల్లాలో పరిశ్రమలను ప్రోత్సహిస్తాం**
**ఎం ఎస్ ఈ ఎం క్లస్టర్ డెవలప్మెంట్ పార్కుల అభివృద్ధికి చర్యలు**
**జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ( డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశం అజెండా అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఏర్పాటుకు వీలుగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రాజెక్టులకు అవసరమైన స్థలాలు గుర్తించాలన్నారు. పరిశ్రమల శాఖ ఏపీఐఐసీతో పాటు, అనుబందల శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగల్ విండో ద్వారా అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ విత్ ఇన్ ఎస్ ఎల్ ఏ లోనే అనుమతులు మంజూరు చేసేలా పరిశ్రమల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పరిశ్రమలకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు మంజూరుకు సమన్వయంతో చర్యలు తీసుకొని నివేదిక అందించాలన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న గోల్డ్ క్లస్టర్, హ్యాండ్లూమ్ క్లస్టర్ డి పి ఆర్ లు సిద్ధం చేసి అనుమతులు మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రాయితీలు అందిస్తున్న పరిశ్రమలకు కాలుష్య నియంత్రణ శాఖ అనుమతులు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల రాయితీలకు సంబంధించి 26 క్లైయిమ్స్ కు రూ.2,38,27,930/–మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమోదించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మిగతా 3వ పేజీలో



# హెల్త్ అసిస్టెంట్ల పునర్నియామకం కోసం సీఎంను కలుస్తా!

**హెల్త్ అసిస్టెంట్లకు భరోసా ఇచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**
**కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నేత జీ.వీ.వీ.ప్రసాద్ వెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్ల పునర్నియామకం విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకించి సమావేశం కానున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు కోల్పోయిన హెల్త్ అసిస్టెంట్ల బృందం శుక్రవారం మంత్రి సత్యకుమార్ ని సచివాలయంలో కలిసింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, ఉద్యోగాలు కోల్పోయిన హెల్త్ అసిస్టెంట్ల విషయం గురించి వాస్తవానికి ఈరోజే శుక్రవారమే సమావేశం కావాల్సి వుందని, అయితే, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణంతో ముఖ్యమంత్రి ఆకస్మికంగా ఢిల్లీ వెళ్లడం వల్ల సమావేశం వాయిదా పడిందని మంత్రి వివరించారు. అయినప్పటికీ త్వరలోనే తిరిగి సమావేశమై హెల్త్ అసిస్టెంట్ల పునర్నియాకం కోసం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోనున్నామని అయన స్పష్టం చేశారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ ఆమోద్యయోగ్యమైన నిర్ణయమే ప్రభుత్వం తీసుకునే అవకాశాలు వున్నాయన్నారు. ఇందుకు సంబందించి తాను సైతం ఆలోచనాత్మకంగా ప్రణాళిక సిద్ధం చేసానని చెప్పారు. ఈ సందర్భంగా బాధితుల తరపున ఉద్యోగుల సంఘం నేత జీ.వీ.వీ.ప్రసాద్ మాట్లాడుతూ, హెల్త్ అసిస్టెంట్లను తొలగించి ఇప్పటికే ఇరవై రోజులు దాటిపోయిందని, పునర్నియామకం విషయంలో జాప్యం జరిగితే బాధితుల్లో మరింత ఆందోళనలు పెరిగి వయస్సు రీత్యా అనేక ఇబ్బందులు వచ్చే ప్రమాదం లేకపోలేదన్నారు.. పునర్నియామకం విషయంలో ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు వహించి మెరిట్ ఆధారంగా అందరికీ లబ్ది చేకూరేలా శాంక్షన్ పోస్టులు అన్నింటినీ న్యాయబద్ధంగా చేపట్టాలని మంత్రిని అభ్యర్థించారు.

**ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రతో..**

కాగా, అంతకు ముందు బాధిత హెల్త్ అసిస్టెంట్ల గురించి కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకుడు జీ.వీ.వీ. ప్రసాద్ ముఖ్యమంత్రి కార్యాలయ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను కలిశారు. తొలగించిన హెల్త్ అసిస్టెంట్లకు త్వరితగతిన పునర్నియాకం జరిగేలా ప్రభుత్వ ప్రతినిధి గా తమకు సాయంచేయాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ముద్దాడ రవిచంద్ర ను ప్రసాద్ కోరారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ గోడౌన్ ను అంతర్గత తనిఖీ లో భాగంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళి, రెవెన్యూ డివిజనల్ అధికారి మధు లత, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారతదేశ అభివృద్ధికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన మృతి యావత్ భారతదేశానికి తీరని లోటని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 1991లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారన్నారు.2004 నుంచి 2014 వరకూ, రెండు పదవీ కాలాల్లో భారత ప్రధానమంత్రిగా సేవలందించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత స్థానాన్ని బలపరిచే చొరవలు, తన జీవిత కాలంలో మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## కరెంట్ చార్జీల పెంపుపై వై.ఎస్.ఆర్.సీ.పీ పోరుబాట

**6 నెలల్లోనే భారీగా ఛారీజలు పెంచిన చంద్రబాబు.**

**రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల అదనపు భారం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్ పేరు పిలుపుతో రోడ్లపైకి చేరిన వైసీపీ శ్రేణులు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మల్లయ్య పాలెం సెంటర్లోని వైఎస్ఆర్ విగ్రహం నుండి ర్యాలీగా వైసీపీ శ్రేణులు నిమ్మగడ్డ వారి పాలెం రోడ్డు లోని కరెంట్ ఆఫీస్ కు చేరుకున్నారు. పెంచిన సర్ చార్జీలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి ఆందోళన బాట పడుతుందని వైసీపీ నేతలు ప్రభుత్వానిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నూనె ఉమామహేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఉడుతూరు ఓం ప్రకాష్ రెడ్డి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చెరుకూరి సాంబశివరావు పెదనందిపాడు మండల కన్వీనర్ షేక్ ఆసిన్ పేరా ప్రత్తిపాడు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగిరెడ్డి పరమారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల శివారెడ్డి బాపతువెంకటేశ్వర్ రెడ్డి వట్టిచెరుకూరు మండలం నాయకులు నాదెండ్ల రామచంద్రయ్య తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ అబద్ధాల్ని ప్రజలు నమ్మరు

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



**వినుకొండ మేజర్ న్యూస్ :** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అబద్దాల్ని జనం నమ్మడం లేదని పోరుబాట వైఫల్యంతో మరోసారి తేలిపోయిందన్నారు ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా పట్టుమని పదిమంది ప్రజలు కూడా వైకాపా ఆందోళనల్లో కనిపించక పోవడమే అందుకు నిదర్శనమన్నారు. కనిపించిన కొద్దిమంది పార్టీ కార్యకర్తలు కూడా ఉదయం అటెండెన్స్‌లు వేయించుకుని జారుకోవడం జగన్, వైకాపా దుస్థితిని ప్రజలందరికీ చూపిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వైకాపా అధ్యక్షుడు జగన్ తీరుని తీవ్రంగా తప్పుబట్టారు చీఫ్ విప్ జీవీ. జగన్ అద్దం ముందు నుంచుని తనను తాను ప్రశ్నించుకోవాల్సిన విషయాలపై రోడ్లపైకి వెళ్లి ఆందోళన చేయడం వల్ల ఏం ఉపయోగమని చురకలు వేశారు. ఆర్నెళ్ల క్రితమే ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టడంతో అయినా అతడి తీరులో మార్పు వస్తుందని అనుకున్నా, పొరపాటే అయిందన్నారు. తప్పుల్ని కూటమి ప్రభుత్వం చేసిన ట్లు, తన వైఫల్యాల్ని ఈ ఆర్నెళ్లలోనే జరిగినట్లుగా చూపించాలని జగన్ ఆపోసోపాలు పడుతు న్నా ప్రజలు పట్టించుకోక పోవడంతో అది సాధ్యం కాలేదన్నారు.

# దేశానికి మన్మోహన్ సింగ్ సేవలు ఎనలేనివి

- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- విజ్ఞాన్స్ వర్సిటీలో మాజీ ప్రధానికి ఘన నివాళులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు శుక్రవారం ఆయా విభాగాల డీన్లు, అధిపతులు,అధ్యాపక సిబ్బంది విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. నివాళి కార్యక్రమానికి హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేసి ఆర్థిక స్వేచ్ఛకు ఆద్యుడయ్యారని కొనియాడారు. దేశానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా, ఆర్‌బీఐ గవర్నర్‌గా, యూజీసీ చైర్మన్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా దేశ పురోభివృద్ధికి వెలకట్టలేని సేవలందించి ఎనలేని ఖ్యాతిని గడించారని పేర్కొన్నారు. దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అసమాన సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోట తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. నివాళి కార్యక్రమానికి హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పార్టీలతో ప్రమేయం లేకుండా ఆయన నాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ముఖ్యంగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, దేశ అభివృద్ధి, సంక్షేమం, సమ్మిళిత విధాన నిర్ణయాలు ఎప్పటికీ గౌరవింపబడతాయన్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు ఆయన సేవలు మర్చిపోలేనివని, దేశానికి ఆయన సేవలు అమూల్యమన్నారు. మచ్చలేని రాజకీయ నేత, నిజాయితీకు నిలువెత్తు రూపం, దార్శనికత కలిగిన సంస్కరణవాది, ప్రపంచ నాయకుడిని దేశం కోల్పోయిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలే దేశంలో పేదరికాన్ని తగ్గించాయన్నారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, నిరాడంబరత అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యశాలల్లో స్కానింగ్ సెంటర్లను పరిశీలించండి : జిల్లా కలెక్టర్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ఆన్లైన్ లో రిజిస్టర్ అయ్యే క్రొత్త స్కానింగ్ సెంటర్స్ మరియు రెన్యువల్ స్కానింగ్ సెంటర్లను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించి తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్ల%శీ%ఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్కానింగ్ సెంటర్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని , స్కానింగ్ కొరకు వచ్చే స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీ ల నుండి గర్భస్థ లింగ నిర్ధారణపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 24 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని , కాని సదరు ఆపరేషన్ లో ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో మొత్తం 296 గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు వున్నాయని , వాటిలో 4 రెన్యువల్ రిజిస్ట్రేషన్ కొరకు , తొమ్మిది మాడిఫికేషన్ కొరకు , ఒకటి క్యాన్సిలేషన్ కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే క్రొత్తగా మూడు స్కానింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని , వాటిని కమిటీ సభ్యులు , ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ క్రొత్త స్కానింగ్ సెంటర్లు , రెన్యువల్ , మాడిఫికేషన్ , క్యాన్సిలేషన్ ను ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ అడిషనల్ జడ్జీ డా. వై. నాగరాజ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డా.కె.విజయలక్ష్మి , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , కమిటీ సభ్యులు డా.సుజాత (గైనాకలజిస్ట్ ) , డా. నాగేశ్వర రావు (అనాటమీ ప్రొఫెసర్ ) , డా. రవీంద్ర నాయక్ (పీడియాట్రిస్ట్) , ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డిఎస్పీ బి.వి.సుబ్బారావు , ఎన్ జి ఓ బి. రాణి తదితరులు ల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంపు

- నిరసనల పేరుతో నేడు డ్రామాలా..!!
- మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో అడ్డగోలుగా అనేకసార్లు విద్యత్ చార్జీలు పెంచిన విషయాన్ని మరచి, ఇప్పుడు తగ్గించాలని నిరసన పేరుతో డ్రామాలు ఆడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం "విద్యుత్ చార్జీలు పెంచారంటూ" వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలను ఖండిస్తూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ .... ఈ రోజు వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు గుజ్జనగుండ్ల విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీద బురద చల్లటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రజల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, మొసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32, వేల కోట్ల విద్యుత్ భారం వేశారన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో అడ్డగోలుగా అనేకసార్లు విధ్యుత్ చార్జీలు పెంచిన విషయాన్ని మరచి ఇప్పుడు తగ్గించాలని నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారన్నారని, అవినీతి, అక్రమాల కేసుల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నిరసన కార్యక్రమాల పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, సౌరవిద్యుత్ ఒప్పందాల్లో ముడుపులు కేసుల్లో అమెరికాలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీ అధినేత జగన్ రెడ్డి పోరుబాట పేరిట ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు.

# హెల్మెట్ ధరించటం భారం కాదు బాధ్యత





**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో**

పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ లో జరిగిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో , వాహనదారులకు హెల్మెట్ ధరించడం పట్ల కలిగే ప్రయోజనాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వాహనదారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వారిలో ఎక్కువ శాతం మంది మరణించడం చాలా బాధాకరంగా ఉంటుంది. కేవలం హెల్మెట్ ధరించక పోవడం వలననే ఈ అనర్థం జరుగుతుందని ఆయన వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహన మరణాలను హెల్మెట్ ధరించడం వలననే అరికట్టవచ్చని జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు మొదటినుండే అపరాధ రుసుం విధించకుండా, వారికి అవగాహన కల్పించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎవరూ కూడా హెల్మెట్ ధరించడం భారంగా భావించకుండా భాధ్యత గా గుర్తించాలని చెప్పారు. ప్రజలు హెల్మెట్ ధరించడం అంటే భారంగా భావిస్తున్నారు. ఆ భావనను మనసులో నుండి తొలగించుకుని హెల్మెట్

- గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి
- అవగాహన కల్పించడమే పోలీసుల ఉద్దేశం
- హెల్మెట్ వల్ల ప్రయోజనాలను వివరించిన ఎస్పీ

ధరించడం భాద్యతగా భావించాలి చెప్పారుబిమన రక్షణ కోసం మాత్రమే కాదు కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసంబి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాదారులు రోడ్డు ప్రమాదాలకు గురై కింద పడినప్పుడు వారి తల నెలకు లేదా ఎదురు వాహనాలకు బలంగా తగలడం వలన వారు అకస్మాత్తుగా మరణించడం లేదా కోమాలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. అదే హెల్మెట్ ధరించినట్లైతే తలకు ఆ గాయాలు తగులకుండా రక్షింపబడి మరణం నుండి తప్పించుకోవచ్చు. ముఖ్యంగా యువత ఎంతో ఖరీదైన ద్విచక్ర వాహనాల మీద హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారు. హెల్మెట్ ధరించడం సిగ్గుగా, మొహమాటంగా భావిస్తున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే కన్న వారికి కడుపు శోకం మిగులుతుంది. అన్న విషయాన్ని మర్చిపోకూడదు. గుంటూరు జిల్లాలో చూసుకుంటే ఈ సంవత్సరం సుమారు 1000 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో సుమారు 340 ద్విచక్ర వాహన ప్రమాదాలు నమోదవగా వీటిలో సుమారు 130 మంది. మరణించారన్నారు.. సుమారు 300 మంది గాయపడినట్లు ఎస్పీ చెప్పారు. ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడుపునప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం విధిగా పాటించాలి. శరీరానికి వస్త్రాలు ఎంత ముఖ్యమో - వాహనాలు నడుపునప్పుడు తలకు హెల్మెట్ అంతే ముఖ్యమని గుర్తెరిగి ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలి. అందుకే గుంటూరు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. యముడు, యమభటులు వేషధారణలో ఉన్న పలువురిచే హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించిన విధానం పలువురిని ఆకట్టుకుంది. ద్విచక్ర వాహనాలపై ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి...?, సంభవిస్తే ఏమవుతుంది...? ఆ తరువాత మృత్యువు ఎలా మనల్ని వెంటాడుతుంది అనే దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు కళాకారులు ప్రదర్శించారు. కళాకారుల ప్రదర్శనను మెచ్చుకుని, వినూత్న రీతిలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన పెదకాకాని సీఐ నారాయణ స్వామి ని ఎస్పీ అభినందించారు. లిహెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ప్రజలను అభినందించి, వారిని ప్రోత్సహించడం కోసం గులాబీలను ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అతను జివి రామమూర్తి , పెదకాకాని సిఐ నారాయణస్వామి, ఎస్ఐ మేరాజ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తొలగించాలి

**నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి డిమాండ్**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఇచ్చిన పిలుపుమేరకు నరసరావుపేటలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల చక్రారెడ్డి కాకుమాను మంగపతిరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి రొంపిచర్ల మండల అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి చిట్టిబాబు పడాల అనిమిరెడ్డి కందుల ఎజ్రా గాబ్రియల్ ఎం స్వామి యార్డ్ మాజీ చైర్మన్ పచ్చవ రవీంద్ర పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు రోడ్డులోనే మాజీ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్ శాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## చకచకా అమరావతి..!

(మొదటి పేజీ తరువాయి)




ఉండేలా డిజైన్ చేసింది. ఈ పనులకు 2018 డిసెంబరు 27న సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. డయా (రెండు వరుసల) గ్రిడ్ పద్ధతిలో ఐదు టవర్లను నిర్మించాలని అప్పట్లో ప్లాన్ చేశారు. అసెంబ్లీ భవన ప్రాంగణంలో 69.8 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ టవర్ల నిర్మాణానికి రూ.4,890 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మళ్లీ ఆరేళ్ల తర్వాత సరిగ్గా అదే సమయానికి ఇప్పుడు ముందస్తు పనులు మొదలు కావడం విశేషంగా చెబుతున్నారు. భారీ భవనాలకు కీలకమైన పునాదుల నిర్మాణాన్ని అప్పట్లో రికార్డు సమయంలో పూర్తి చేశారు. మూడు రోజుల్లో, అంటే 72 గంటల్లో 10,816 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, నిర్మాణ సంస్థ అయిన నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ(ఎన్‌సీసీ) ఈ పనిని 66 గంటల్లోనే పూర్తిచేసింది. ఒక కార్యాలయం కోసం దేశంలో నిర్మించిన అతిపెద్ద రాఫ్ట్‌గా ఇది రికార్డులకెక్కింది. 13 అడుగుల లోతులో వేసిన ఈ ర్యాఫ్ట్ ఫౌండేషన్‌కు ప్రపంచ ప్రఖ్యాత ఫోస్టర్ అండ్ పార్టనర్ సంస్థ డిజైన్ చేసింది. షాపూర్జీ- పల్లోంజి సంస్థ ఆ రికార్డును సాధించింది. అయితే గత ఐదేళ్లు పనులు ముందుకు కదలకపోవడంతో ఈ ప్రఖ్యాత నిర్మాణం నీళ్లలో మునిగిపోయింది. ఐఐటీ హైదరాబాద్ బృందం ఈ ఏడాది ఆగస్టులో నీటి లోపల ఉన్న పునాదులను పరిశీలించి పనులు కొనసాగించొచ్చని నివేదిక సమర్పించింది. దీంతో మళ్లీ టెండర్లు పిలిచిన ప్రభుత్వం మరో పక్క నుంచి పనులు చేపట్టేందుకు అనువుగా నీటిని తోడుతోంది. దీంతో కొద్ది రోజుల్లో అమరావతి పనుల్లో పురోగతి ఉంటుందని భావిస్తున్నారు.


## జిల్లాలో పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

జనరల్ మేనేజర్ ఏ జయలక్ష్మి, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బి. హిజ్జా మనోరమ , ఏపీ ఎస్ ఎఫ్ సి మేనేజర్ అజిత, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్ , ఏపిపిసీబి ఈఈ ఎండి నజీనా బేగం , ఈఈ / టి/ సీఆర్డీఏ , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ జయలక్ష్మి , ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కే మంగాదేవి, డిపిఓ సాయికుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మున్నా వెంకటేశ్వర్లు, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూధన రావు ,డిసిఎల్ ఏ. గాయత్రి దేవి , జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసర్ రెడ్డి , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంగీతరావు జియంసి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, సిక్కి ఆర్ఎం పరిమళ, ఎఫ్ ఏ పి సి ఐ ప్రతినిధి అజయ్ కుమార్, డి ఐ ఏ ప్రతినిధి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ మృతి పార్టీకి తీరనిలోటు

**డాక్టర్ చందు సాంబశివుడు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి మెరుగైన సేవలు అందించిన మహా నేత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక మారీస్ పేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీ నియొజక వర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు ఆద్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళీ అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా, పివి నరశింహారావు ప్రధానిగా ఉన్న మంత్రిమండలిలో ఆర్థిక మంత్రిగా అనంతరంయుపిఎ ప్రభుత్వంలో ప్రధానిగా మన్మోహన్ సింగ్ తమదైన పరిపాలన దక్షతతో దేశానికి మెరుగైన సేవలు అందించిన మహనీయుడని డాక్టర్ సాంబశివుడు మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడారు. ఆయన మృతి పట్ల పార్టీలోని పలువురు నాయకులు తమప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## తుగ్లక్‌కి ఏమాత్రం తీసిపోని జగన్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ఆంధ్ర ప్రజల నడ్డివిరిచి వసూలు చేసింది వైసిపి ప్రభుత్వం కాదా అని రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావురూ. 32,166 కోట్లు క్షవరం అయితే వివరం వస్తుంది అంటారు పెద్దలు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా జగన్ రెడ్డికి ఇంకా వివరం లేదు, తత్వం బోధపడలేదు అనేదానికి ఆయన, వైసీపీ నేతలు కార్యకర్తలు నేడు చేస్తున్న ధర్నాలు, నిరసనలే నిదర్శనం అన్నారు. తనకు మాత్రమే అచ్చొచ్చే పిచ్చి చేష్టలు, చర్యలతో జగన్ మరోసారి తుగ్లక్ కి తానేమీ తీసిపోనని నిరూపించుకున్నాడు. 2014-19 మధ్య విభజనానంతర రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ లో నిలిపిన చంద్రబాబు డిస్కమ్ లు, విద్యుత్ తయారీ సంస్థలు, ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా నాణ్యమైన విద్యుత్ ను రాష్ట్రానికి అందించిన ఘనత చంద్రబాబు ది అని ప్రత్తిపాటి తెలిపారు. 2019 లో జగన్ అధికారలోకి వచ్చి రాగానే పవర్ పర్చేస్ అగ్రిమెంట్స్ ల రద్దు నిర్ణయంతో రాష్ట్ర విద్యుత్ రంగం నడ్డి విరిచేశాడు. అంతులేని తన ధనాశతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కుదేలు చేసింది కాక, అవినీతి చర్యలతో అమెరికా కోర్టుల్లో కూడా తన పేరు మారు మోగేలాచేశాడు. మొత్తంగా రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టింది మొదలు దిగిపోయేలోపు విద్యుత్ రంగానికి, ప్రజలకు జగన్ చేసిన నష్టం అక్షరాలా రూ.1,29,503 కోట్లు. ఇందులో 2019-2024 లో పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్, సర్ చార్జీల మోత, డిస్కమ్ లు, పంపిణీ సంస్థలపై పడ్డ భారం, విద్యుత్ కొనుగోళ్లలో మోసాలు, ప్రజలపై వేసిన భారాలున్నాయి అని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ జమానాలో విద్యుత్ సంస్థల అప్పులే రూ. 50 వేల 49,596కోట్లకు పెరిగాయి. ఈ విధంగా అప్పులు చేసి.. ఎక్కువ ధరకు ప్రైవేటు సంస్థల నుంచి కొనుగోళ్లు జరిపి,జనాన్ని వీర లెవల్లో బాదేసి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ఇచ్చాడా అంటే అదీ లేదు. తండ్రి హయాంలో పవర్, క్రాప్ హాలిడేలు ప్రకటిస్తే, కొడుకు దెబ్బకు ఏపీ ఎలక్ట్రిసిటీ వ్యవస్థ శాశ్వత నిద్రలోకి చేరే దుస్థితి దాపురించింది. తన హయాంలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ. 32,166 కోట్లను వివిధ రకాల చార్జీలతో కలిపి ముక్కు పిండి వసూలు చేసిన, నయా దోపిడీదారు సిగ్గులేకుండా ఇప్పుడు ధర్నాలు, తన హయాంలోనే జనంపై మోయలేని భారం పడేలా చేసి, ఇప్పుడు తాను ఉత్తముడిని అన్నట్లు కవరింగ్ ఇస్తూ, తన తప్పులను కూటమి ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు ప్రత్తిపాటి. ప్రజలకు మేలు చేయడానికే అంటూ అస్మదీయులకు అడ్డగోలుగా కరెంటు కొనుగోళ్లు అప్పగించి, రాష్ట్ర విద్యుత్ రంగ పతనానికి బాటలు వేశాడు. అలాంటి వ్యక్తి కించిత్ కూడా సిగ్గులేకుండా, విద్యుత్ చార్జీలు పెరిగాయి. చంద్రబాబు పెంచాడు.ప్రజల్ని వంచించాడు. అంటూ ధర్నాలు, నిరసనలు చేయడం ఆయన నీతిమాలినతనం కాదా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నా. ప్రజలు కొట్టిన చావుదెబ్బతో బిక్కచచ్చిన జగన్ రెడ్డి ఉనికి కోల్పోయిన తన పార్టీని, పక్కచూపులు చూస్తున్న వైసీపీ నాయకులను కాపాడుకోవడానీకే ఇప్పుడు కొత్త నాటకం ప్రారంభించాడు. దానిలో భాగంగానే చంద్రబాబు ప్రజారంజక పాలన, కూటమి ప్రభుత్వానికి నానాటికీ ప్రజల్లో పెరుగుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేక విద్యుత్ చార్జీల పెంపు పేరుతో వీరంగం వేస్తున్నాడు అని ప్రత్తిపాటి ధ్వజం ఏత్తారు.

# కోస్టల్ బ్యాంక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మంగళగిరి, మేజర్ న్యూస్:




మంగళగిరి కోస్టల్ బ్యాంక్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కోస్టల్ బ్యాంకు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని బ్రాంచ్ మేనేజర్ కె. మదుబాబు వివరించారు. బ్యాంకు నిర్వాహణతో పాటు సామాజిక స్పృహ తో బాధ్యతగా భావించి మా బ్యాంకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్య శిబిరం నందు సుమారు 200 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారు. డాక్టర్ ధర్మతేజ పర్యవేక్షణలో బిపి, షుగర్, థైరాయిడ్, కంటి సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో కోస్టల్ బ్యాంకు మంగళగిరి శాఖ మేనేజర్ కె.మధుబాబు, ఆడిటర్ ఐ.లక్ష్మీనారాయణ.ఫీల్డ్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ అజీమ్, బి హరిత,యం.శ్రీనివాసు, యం నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం పొందిన

# అర్షియా ఫాతిమా అభినందనీయురాలు

▸ సమగ్ర శిక్ష ఏ.పీ.సి బి. విజయలక్ష్మి



గుంటూరు మేజర్ న్యూస్:

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిపిన వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో తృతీయ స్థానం పొందిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అర్షియా ఫాతిమా ను సమగ్ర శిక్ష ఏ.పీ.సి బి. విజయలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ ఉన్నతంగా ఎదుగుతున్నారని, బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. బాలికా విద్య బాగున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసిం మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో బహుమతి పొందిన విద్యార్థిని అర్షియా ఫాతిమా, గైడ్ టీచర్ ఎం.డి. ఆరిఫ్ ను అభినందించారు.

# కొత్త పుల్లారెడ్డిగూడెంలో రెవెన్యూ సదస్సులు



వెల్దుర్తి, మేజర్ న్యూస్ :

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామం నందు శుక్రవారం తాసిల్దారు షేక్ బాషా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా స్థానిక కూటమి నాయకుడు కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు షేక్ బాషా మరియు గ్రామ పెద్దలు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కె వెంకటేశ్వర్లు నాయక్, టిడిపి నాయకులు రేఖ్యా నాయక్, మల్లు నాయక్, హనుమంత్ నాయక్, అమీర్య నాయక్, మరియు గ్రామ విద్య కమిటీ చైర్మన్ కిరణ్, మండల రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి బిడ్డకు విద్యను అందించడమే లక్ష్యం

▸▸ బడి బయట విద్యార్థులు లేకుండా చేద్దాం

▸▸ సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి



గుంటూరు మేజర్ న్యూస్ :

సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ఎంసి మెంబర్స్ కు ఎస్ఎంసీ బాధ్యతలకు సంబంధించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం గుంటూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చౌత్రానందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎస్ఎంసి సభ్యులు, టీచర్స్ అందరు కూడా పూర్తిగా సమన్వయంతో పనిచేస్తూ పాఠశాలకు సంబంధించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. అలాగే సమగ్ర శిక్ష అందజేస్తున్న ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ప్రతి ఒక్కటి కూడా స్కూల్ అభివృద్ధి కోసం విద్యార్థుల్లోని లెర్నింగ్ ఔట్ కం లను పెంపొందించడానికి ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. వీటికి సంబంధించి రాష్ట్ర సమగ్ర శిక్ష అనేక రకాల ట్రైనింగ్ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుందని వాటన్నిటిని కూడా ఉపాధ్యాయులు వినియోగించుకొని పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించడం జరిగింది. అలాగే బయట పిల్లలు ఎవరూ లేకుండా లాంగ్ ఆబ్సెంట్ ని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు అందరూ కూడా పరిశీలిస్తూ ఆ పిల్లలందరూ కూడా పాఠశాలకు తిరిగి వచ్చేలాగా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యాలయం నుండి అబ్జర్వర్ గా మనోహర్ నాయక్ రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అందరు కూడా ఈ ట్రైనింగ్ నీ వినియోగించుకొని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఖాసిం, డి ఆర్ పి లు ప్రసాద్, ఏడుకొండలు, జాకబ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారతదేశ ఆర్థిక వ్యవస్థ నావికుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

సంక్షోభంలో చిక్కుకున్న భారత దేశ ఆర్థిక నావకు దిక్సూచి అయి విజయ పథాన నడిపించిన మహా నాయకుడు మాజీ ప్రధాని జహర్లాల్మన్మోహన్ సింగ్ అని మహనీయుని మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికే తీరని లోటు అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాప సందేశాన్ని పంపించారు.

మన్మోహన్ జి మళ్లీ మళ్లీ పుట్టాలి మనదేశంలోనే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ప్రకటనపై చిలకలూరి పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామ కోటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న, మూడు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకే నారిశెట్టి సాహిత్యం

▸ ఆచార్య గంగాధర్ ఉపకులపతి నాగార్జున యూనివర్సిటీ



గుంటూరు మేజర్ న్యూస్ :



గుంటూరు డిసెంబర్ 27 తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడేందుకు నిరంతరం తన రచనల ద్వారా తపనపడే గొప్ప దార్శనికుడు ఆచార్య నారిసెట్టి వెంకట కృష్ణారావు అని నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గంగాధర్ పేర్కొన్నారు. ఇటీవల ఉత్తమ అధ్యాపకులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా విశిష్ట పురస్కారాన్ని నారిశెట్టి వెంకట కృష్ణారావు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నారి శెట్టి శిష్యులు బుక్కే ధనక నాయక్ ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థులు బృందం శుక్రవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అరండల్ పేట మూడో లైన్ లోని గోకులం సమావేశం మందిరంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి విశ్రాంత ఆచార్య బి ఏ ఆర్ సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యాన్ని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసే సామర్థ్యం నారిసెట్టికి ఉందని కొనియాడారు. ఇప్పటికే ఎనభైకిపైగా గ్రంథాలను రచించిన నారిశెట్టి మరెన్నో కీర్తి శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షను వెల్లడించారు. విశ్రాంత ఆచార్యులు పి వరప్రసాద మూర్తి మాట్లాడుతూ నారి శెట్టి పరిశోధకులకు మార్గదర్శకులుగా నిలిచారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్ వారి పాలనలో నిషేధించిన నాటకాలను పరిశోధన అంశంగా ఎంచుకొని ఆ రోజుల్లోనే యువ సాహితీవేత్తగా పురస్కారాన్ని అందుకోవడం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. సన్మాన గ్రహీత మారిశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ నా యెడల ఎంతో వాత్సల్యాన్ని చూపించి చిన్నతనంలో నన్ను ప్రేమతో వెన్నంటి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, నేటి మా సహచర తోటి ఆచార్యులకు సాంగత్యమే నా ఈ సాహిత్య ప్రయాణంలో పురస్కారాలను తెచ్చిపెట్టిందన్నారు. కార్యక్రమంలో నారి శెట్టి వెంకట కృష్ణారావు తోటి ఆచార్యులు, శిష్యులు నారిశెట్టిని పుష్పగుచ్ఛాలు దుస్సాల వారితో ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య బి సింహాచలం, ఆచార్య కె రత్నశీలమణి, ఆచార్య ఎం సురేష్ కుమార్, ఆచార్య నాగరాజు జనసేన నాయకులు వెంకటేశ్వరరావు లు మాట్లాడారు. పలువురు సాహితీ వేత్తలు సాహితి ప్రియులు, యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దుల...



మద్దుల వెంకట కోటయ్యకు నియామక పత్రాన్ని అందజేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా వినుకొండ నియోజక వర్గానికి చెందిన మద్దుల వెంకట కోటయ్య యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియ మిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీరాబాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమా వేశంలో బీసీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు.. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మద్దుల వెంకట కోటయ్య ఆంధ్రప్రదేశ్ లో బీసీ సంఘం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. కరోనా సమయంలో తన సొంత డబ్బుల తో ఎంతో మందికి ఆర్థిక సహాయం, వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని.. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏపిలో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న మద్దుల వెంకట కోటయ్య యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించామని తెలిపారు..ఈ సందర్భంగా మద్దుల వెంకట కోటయ్య మాట్లాడుతూ తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య కు రాష్ట్ర బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సంక్షేమ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు .. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ వై. నాగేశ్వర రావు,రాష్ట్ర ఇంచార్జి యలగాల నూకానమ్మ తదితరులు పాల్గొన్నారు..

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నరేంద్ర

**పెదకాకాని, మేజర్ న్యూస్ :**




మండల కేంద్రమైన పెద కా కాని లో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు షేక్. బాజీ(72), సీనియర్ నాయ కులు దానబోయిన వెంకట నారా యణ(65), ఉయ్యూరు నాగయ్య(94), తోటకూర సలోమి (63), ఉయ్యూరు నాగ లీల కుమారి (64) కొద్దిరోజుల క్రితం మృతి చెందారు.విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు దూళిపాల నరేంద్ర కుమార్ వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, లింగంగుంట సాల్మన్ రాజు (బుజ్జి), దర్శి భాస్కరరావు,యోహాను, నంబూరు సాంబయ్య, రాజేష్, స్థానిక టిడిపి నాయకులు,,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి డి సి సి బ్యాంకుని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర



**పెదకాకాని మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన పెదకాకానిలో శుక్రవారం నూతన జిడిసిసి బ్యాంకును పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలందరూ ఈ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది సఖ్యతగా మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ సహకార బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.భార్గవ్ రెడ్డి, డీడియం నాబార్డ్ జి. శరత్ బాబు, ఏపీ రాష్ట్ర సహకార బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ బాలాజీ రావు, జి డి సి సి బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.కృష్ణవేణి, బ్యాంకు సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగం పై అవగాహన ర్యాలీ

➡ హెల్మెట్ వినియోగించటం తప్పనిసరిగా అలవర్చుకోవాలి - మంగళగిరి పట్టణ సిఐ డి వినోద్ కుమార్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించటం తప్పనిసరిగా అలవర్చుకోవాలని మంగళగిరి పట్టణ సిఐ డి వినోద్ కుమార్ అన్నారు. మంగళగిరి పట్టణ పోలీసులు హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. హెల్మెట్ లేకపోతే జరిగే ప్రమాదాలు గురించి వివరిస్తూ బైక్ ర్యాలీని పట్టణ సిఐ వినోద్ కుమార్ ఆద్వర్యంలో పట్టణ స్టేషన్ నుండి గౌతమబుద్ధారోడ్డు, మెయిన్ బజార్, తెనాలి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. మైక్ ద్వార ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. తద్వార ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్ర నాయక్. హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, కానిస్టేబుల్ ఏడుకొండలు, వేణు, సుధీర్, బాబు రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎన్ యూ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌కు కార్పొరేట్ తరహా శిక్షణ

**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-**




ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ పొందేందుకు కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఇన్చార్జి విసి ఆచార్య కె.గంగాధర్ రావు పేర్కొన్నారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న ప్రొఫెసర్ వై ఆర్ హర గోపాల్ రెడ్డి సెమినార్ హాల్ ఇంజనీరింగ్ కాలేజ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ పై కోడ్ తంత్ర సంస్థ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ గంగాధర రావు మాట్లాడుతూ సి ఆర్ టి వినియోగించుకొని విద్యార్థులు రాబోయే ప్రాంగణ ఎంపికల్లో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే.రత్నషీలామణి విద్యార్థులకు శుభాకాంక్షలు జేసి విద్యార్థులకు శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించాలని కోరారు. గౌరవ అతిథిగా పాల్గొన్న విట్ కళాశాల డీన్ ప్రొఫెసర్ కుమార్ స్వామి మెటవర్స్ టెక్నాలజీ (వర్చువల్ వర్ల్డ్), క్వాంటమ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్చార్జి ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్ మాట్లాడుతూ పైథాన్ లాంగ్వేజ్ యొక్క విశిష్టతను,వాటి అప్లికేషన్స్ అన్ని సబ్జెక్టుల్లో ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కోడ్ తంత్ర జోనల్ హెడ్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ట్రైనింగ్ ద్వారా విద్యార్థుల యొక్క కాంపిటీటివ్ కోడింగ్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకొని ప్రాంగణ ఎంపికలు ఉద్యోగాలు సాధించేటట్లు తయారు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య మాట్లాడుతూ 20 రోజులు ట్రైనింగును విద్యార్థులు శ్రద్ధ శక్తులతో నేర్చుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండీ తౌసిఫ్ అహ్మద్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చండీఘర్ డిస్కం విద్యుత్ ప్రైవేటీకరణను ఒప్పుకోం

▸▸ రాష్ట్రంలో అదానీతో ఉన్న విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలి - సిఐటియు డిమాండ్

**గుంటూరు మేజర్ న్యూస్ :**




చండీఘర్ డిస్కం విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన బాట పట్టిన ఉద్యోగ కార్మికులకు సిఐటియు సంఘీభావం తెలుపుతూ రాష్ట్రంలో అదానితో కుదుర్చుకున్న అన్ని రకాల విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శంకర విలాస్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, కార్యదర్శి బి లక్ష్మణరావు, విద్యుత్ వినియోగదారుల ఫోరం కన్వీనర్ మహమ్మద్ సలీం, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్లకుంట శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చండీఘర్ లో విద్యుత్ ప్రైవేట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారన్నారు రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రైవేటీకరణ విధానాలు అమలు జరుపుతున్నారని, ఇప్పటికే స్మార్ట్ మీటర్లు మరియు సెకీలో అదానీ అవినీతి జరిగిందని హిడన్ బర్గ్ నివేదిక బయట పెడితే దానిపై అధికార ప్రతిపక్షాలు మాట్లాడటం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని పగలగొట్టనని గతంలో లోకేష్ ఆదేశాలు జారీ చేశారని మరి ఇప్పుడు వాడవాడలా బిగిస్తుంటే వాటిపై నోరు మెదపట్లేదు అన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అదానీతో కుదుర్చుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం సాంబశివరావు, కె నళినికాంత్, బైరగాని శ్రీనివాసరావు, ఎం ఏ చిష్టి, రమణ, కళ్యాణి, మస్తాన్వలి, లూదర్ పాల్, ఫణి, సీతారాం, కళ్యాణి, సాంబశివరావు, జి పవన్, భాష, ఆచారి, టి శ్రీనివాసరావు, షేక్ ఖాసిం షహీద్, షేక్ ఖాసిం వలి, కిన్నర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలపై కరెంటు చార్జీల పిడుగు వేసిన కూటమి ప్రభుత్వం

## మంగళగిరిలో విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్ సీపీ నిరసన



మంగళగిరి: కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా మంగళగిరి పట్టణంలోని కొప్పురావు కాలనీ నాలుగో లైన్ లో విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద శుక్రవారం వైఎస్సార్ సీపీ నియోజక వర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వేమారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని అని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని అన్నారు. ఈ ఆరు నెలల కాలంలోనే రూ/-15,485 కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపబోతున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ప్రతి చిన్న కుటుంబం నేడు విద్యుత్తు లేకుండా మనుగడ సాగించడం చాలా కష్టంగా మారిందని, ఈ విద్యుత్ చార్జీలు ప్రజలకు గుదిబండగా మారే పరిస్థితిని ఈ కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపులో బాగంగా శ్రేణులు విద్యుత్ కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందించి ప్రజలపై భారం మోపద్దని పునపర్శన్లో చేయాలని అభ్యర్థించామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ నేడు కరెంటు లేనిదే ఏ పని జరగదు సామాన్య ప్రజలపై కరెంటు చార్జీల భారం మోపడం కూటమి ప్రభుత్వానికి సరికాదని తెలియజేశారు చంద్రబాబు ప్రభుత్వం మొదటి దశలో 6000 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీలుగారూపంలో పెంచబడటం తర్వాత దశలో 9000 కోట్లు రూపాయలు సర్దుబాటు చార్జీల రూపంలో వసూలు చేయబోవటం ప్రజల పై భారం మోపటమేనని వివరించారు పేదలకు ఇచ్చే ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీలకు ఇచ్చే రాయితీ విద్యుత్తును కూడా కొనసాగించడం లేని ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఇటువంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయని సంపద సృష్టిస్తాం అని చెప్పున్న చంద్రబాబు ప్రజలకు కష్టాలు సృష్టిస్తున్నారని విమర్శించారు విద్యుత్ చార్జీల రూపంలో 15,485 కోట్ల రూపాయలు భారం మోపటానికి సిద్ధమయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి అరుణ, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ కౌన్సిలర్స్ మాజీ వార్డు మెంబెర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ పట్టణంలో



వినుకొండ పట్టణంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేడు కరెంటు చార్జీల బాదుడు పై వైస్సార్సీపీ పోరుబాట కార్యక్రమాన్ని వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నిర్వహించారు. వినుకొండ లోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో నుండి కారంపూడి రోడ్ లో గల కరెంటు ఆఫీస్ వద్ద కు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కరెంటు ఆఫీసు వద్దకు చేరుకొని ప్రజలపై కూటమి ప్రభుత్వం మోపిన భారాన్ని తగ్గించాలని, డిమాండ్ చేస్తూ విద్యుత్ అధికారులకు మెమోరాండం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ,.. ప్రజలపై కరెంటు చార్జీల పిడుగును కూటమి ప్రభుత్వం వేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు విరుద్దంగా పాలన సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెనాలిలో ..

ప్రజలకు ఇచ్చిన హామీని వక్రీకరించి వారిపై కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారం మోపడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రశ్నించారు. ఇదేనా కూటమి నేతలు ప్రజలకిచ్చిన హామీయని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విద్యుత్ చార్జీల





పెంచడాన్ని నిరశిస్తు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక చెంచుపేటలోని విద్యుత్ డిఇ కార్యలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ సచ్చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతుకూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై 15 వేలకోట్ల పైన భారం మోపడం అమానుషమన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో సంక్షేమ ఫలాలు పొందే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వివిధ రూపాల్లో సంక్షేమ పథకాలు అందించడంతోపాటుగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు వేల పెన్షన్ను, నాలుగు వేలకు పెంచడం మినహా, మరే సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రజలకు చేరువ చేయకపోగా, అదనంగా విద్యుత్తు చార్జీలు పెంచి వారిపై భారం మోపిందన్నారు. గడచిన నవంబర్ నెలలో,6వేల,72 కోట్ల మేర, పెంచి విద్యుత్ చార్జీలు పెంచి,బిల్లులు ఇచ్చారని, మరల జనవరిలో 9 వేల 411 కోట్ల మేర విద్యుత్ బిల్లులు పెరగనున్నాయని శివకుమార్ ఆరోపించారు. పెంచిన విద్యుత్ సచ్చార్జీలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతప్రభుత్వం రెండువందల యూనిట్ల వరకు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇచ్చిందని, ఆవిధంగా తెనాలి నియోజకవర్గంలో 18 వేల 500 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు లబ్దిపొందాయని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం తొలగించ నుందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక, సరైన సంక్షేమం అందక, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. తక్షణమే విద్యుత్ సచ్చార్జీలను రద్దుచేసి, ఇస్తామన్న సంక్షేమం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ డిఇ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈనిరసన ప్రదర్శనలో పార్టీ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, దేసు శ్రీనివాసరావు, మద్దాలి శేషాచలం,అక్కిదాసు కిరణ్, తాడిబోయిన రమేష్, బూరెల దుర్గా, కఠారి హరీష్, ఎస్. సాంబశివరావు, పలువురు వైసిపి కౌన్సిలర్ లు,పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "సూపర్ సిక్స్ " లేదు.. సూపర్ షాక్ ఇచ్చారు..

**▸▸ ప్రజలపై విద్యుత్ భారం మోపిన కూటమి సర్కార్. ▸▸ మాజీ రాష్ట్ర గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చిట్టా.**

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :

కూటమి ప్రభుత్వం గృహ వినియోగదారులపై మోపిన విద్యుత్ భారాన్ని వెంటనే నిలిపివేయాలని, సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలకు సూపర్ షాక్ చంద్రబాబునాయుడు ఇచ్చారనిమాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి పిలుపుమేరకు నియోజకవర్గంలో విద్యుత్ చార్జీల పెంపకపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైయస్సార్సీపి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు వెళ్లారు. అనంతరం అక్కడ విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా చిట్టా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరు వింటేనే చంద్రబాబు భయపడుతున్నారని, ఇక్కడ దుర్మార్గపు పాలన కొనసాగుతుందని ఇరుకు పాలెం గ్రామంలో పంచాయతీ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా ఇంటిపై దాడి చేశారని చిట్టా ఘాటుగా విమర్శించారు.నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు..ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చినమాట తప్పారని ఎన్ని కల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ఎస్సీ ఎస్టీ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని వారు డిమాండ్



చేశారు. కార్యక్రమములో పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వైద్యుల విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు,పట్టణ అధ్యక్షుడు మౌలాలి,వైస్ చైర్మన్ లు నాగుల్ మీరా ,కోటేశ్వర నాయక్,కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్,కళ్ళం విజయభాస్కరరెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలు వెంటనే చెల్లించాలి



నరసరావుపేట, మేజర్ న్యూస్

ద్విచక్ర వాహనదారుల పెండింగ్లో ఉన్న చలానులను వెంటనే చెల్లించాలని వన్ టౌన్ సిఐ విజయ్ చరణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ద్విచక్ర వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వారం క్రితం నుంచి పట్టణంలో ద్విచక్ర వాహనాల పెండింగ్ చలానాలపై ప్రత్యేక తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించామన్నారు. ద్విచక్ర వాహనం పట్టుకున్నపుడు పెనాల్టీ విధిస్తే ఫోన్ కు మెసేజ్ వస్తుందని అన్నారు. ఆ పెనాల్టీని పోలీస్ యాప్ ద్వారా గాని, మీ సేవ ద్వారా గాని చెల్లించవచ్చున్నారు. ఇటువంటి సందర్భాలలో ఫేక్ మెసేజ్ వచ్చి తమను ఇబ్బందులకు గురి చేయవచ్చని వివరించారు. ప్రజలందరూ ఫేక్ యాప్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుకు మద్దతుగా ఆత్మీయ సమావేశం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు, కృష్ణ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరులోని ఎన్ జి ఓ కళ్యాణ మండపం లో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఉపాధ్యాయు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కళాధర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, పట్టబద్ధులకు విజ్ఞప్తి చేశారు. మార్చి నెలలో జరగబోవు ఎన్నికల గురించి కళాధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై, ఉద్యోగ కార్మిక సంఘాల గొంతుకగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సిఐటియు అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థి గా ఎమ్మెల్సీ గా గెలిచిన దగ్గరనుంచి నిరుద్యోగుల సమస్యల పైన, ఉద్యోగుల సమస్యల పైన. స్కీమ్ వర్కర్ల సమస్యలపై ప్రత్యక్షంగాను శాసనమండలిలో మాట్లాడటంతో పాటు, పోరాటాల్లోనే పాల్గొన్న చరిత్ర ఆయనదని అన్నారు.



ఆయనకు మద్దతుగా జరిగే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు సలీం, ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.డి. చిస్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి శ్రీనివాసరావు, యూటీఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, జి వెంకటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, ఆదినారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు జి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వి ప్రఖ్యకు అరుదైన అవకాశం

**తెనాలి, మేజర్ న్యూస్**



తెనాలికి చెందిన కూచిపూడి యువనర్తకి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్యకు అరుదైన అవకాశం దక్కింది. ప్రపంచస్థాయి వేదికపై నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం తెనాలి కళా రంగానికి దక్కిన గౌరవమని పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నుండి కృష్ణాజిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో అంగరంగ వైభవంగా ఆదివారం వరకు జరుగనున్న కూచిపూడి నృత్య పతాక స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాలలో పట్టణానికి చెందిన కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్యకు ఆ వేదిక పై నృత్యం చేసే అవకాశం దక్కింది. శనివారం మధ్యాహ్నం ఆమె నృత్య ప్రదర్శన చేయను న్నారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ వేదాంతం నాగ వెంకటాచలపతి ప్రపంచస్థాయిలో జరుగుతున్న మూడు రోజుల కార్యక్రమంలో తనకి అవకాశం కల్పించడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రఖ్య ఇంతటి గొప్ప వేదికపై నృత్య ప్రదర్శనకు అవకాశం రావడం పట్ల పట్టణ ప్రముఖులు అభినందించారు.

# దోమల వల్ల సంక్రమించే వ్యాధులను అరికట్టండి

▸▸ అధికారులను ఆదేశించిన చీఫ్ విప్ జి.వి.

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణంలోని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు ఆదేశం మేరకు నీటిలో వృద్ధి చెందే దోమల వల్ల కలిగే వ్యాధులను ఎదుర్కోవడానికి, మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ విస్తృతంగా ఫ్రై డే-డ్రై డే కార్యక్రమములో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఇండ్లలోని తొట్లలో పూల కుండీల్లో ఇంటిపైనున్న వాటర్ ట్యాంకుల్లో దోమల పెంపకం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు,దీనితో కమీషనర్ ఫ్రైడే-డ్రై డే కార్యక్రమంలో యాంటీ లార్వా ఆపరేషన్స్ (%ూూూ%)కు ఉపక్రమించాలని కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను ఎదుర్కోవడంలో మున్సిపాలిటీ ఎలాంటి ఆత్మసంతృప్తిని సహించదని కమిషనర్ ఉద్ఘాటించారు. యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ ఫ్రీక్వెన్సీని పెంచి సరైన లార్విసైడ్ అప్లికేషన్‌ని నిర్ధారించి మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను మెరుగుపరచుకోవాలని పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులకు ఆదేశించారు.


ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గృహస్థులు తమ ఇళ్లు మరియు బహిరంగ ప్రదేశాల చుట్టూ నిలిచిపోయిన నీటిని



తొలగించాలని,దోమల వికర్షకాలను ఉపయోగించాలని మరియు ALO కార్యకలాపాలకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మేడలపై ఉన్న వాటర్ ట్యాంకులను తరచూ శుభ్రం చేసుకొని ఒకపూట ఎండ బెట్టి దోమల పెరుగుదలను నివారించాలని కొబ్బరిబోండాలు పాత టైర్లు మూసుకుపోయిన కాలువలు సింక్‌లు ఫ్లవర్ వాజ్‌లు మొక్కల కుండీలు బాత్రూమ్ సింక్‌లు టాయిలెట్లు కిచెన్ సింక్‌లు డిష్రాక్‌లు ఎయిర్ కూలర్‌లు కాంక్రీట్ పైపులు నీటి కుంటలు మూసుకుపోయిన గట్టర్‌లు జంతువులు ఉండే ప్రదేశాలు తోటలు మరియు చెత్త డబ్బాలు ఎప్పటికప్పుడు పరిశీలించుకొని శుభ్రపరుచుకోవాలని దోమల ద్వారా వ్యాపించే మలేరియా డెంగ్యు జికా వంటి వ్యాధులపై పోరాటంలో భాగస్వాములు కావాలని కమీషనర్ పౌరులకు విజ్ఞప్తి చేశారు.

## 2024మెగా ఇయర్ సెలబ్రేషన్ లో భాగంగా రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్డు, పంపిణీ చేసిన జనసేన పార్టీ నాయకులు.

- జనసేన ఆంధ్ర కో కన్వీనర్ పెంటేలబాలాజీ.




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

2024 మెగా ఇయర్ సెలెబ్రేషన్లో భాగంగా రెండవ రోజు అనగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా అభిమాని మరియు జనసేన పార్టీ నాయకులు అచ్చుకోల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ కో కన్వీనర్ పెంటేల బాలాజీ , పార్టీ నాయకులు గోవిందు గణేష్ , అచ్చుకోల మురళీకృష్ణ , తిమ్మిశెట్టి కోటేశ్వరరావు , ఎస్సార్ శీను , ఆశ రాధాకృష్ణ, తోటకృష్ణమూర్తి ,ముద్దా యోబు , వీర మహిళ అమరేశ్వరి , మల్లా కోటి ,కన్నా, నాగేంద్ర , సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# 3న అవయవ దానంపై గుంటూరులో మహాసభ

**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :**

అన్ని దానాలలో కెల్లా.. అవయవ దానం మిన్న అనే సూక్తితో తమ సంస్థ పనిచేస్తున్న అని అవయవదానంతో మనిషి మరణించినా ఎనిమిది మందికి కొత్త జీవితాన్ని ప్రసాదిం చి, వారిలో జీవించవచ్చని అఖిల భారత శరీర అవ యవదాతల సంఘం వ్యవస్థాపకురాలు, సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు చైర్పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి చెప్పారు. గురువారం గుంటూరు జీజీహెచ్లో అవయవదా నంపై అవగాహన కోసం రూపొందిచిన పోస్టర్ ను ఆమె శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణతో కలిసి ఆవిష్కరించినట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో చెప్పారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా సంఘం ఐదో మహాసభను గుంటూరులో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 3న గుంటూరు వైద్య కళాశాల జింఖానా ఆడిటోరియంలో జరిగే ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కె. సత్య కుమార్, విశిష్ట అతిథిగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం .టి.కృష్ణబాబు విచ్చేయనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోదబాలు, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంపీ కృష్ణ బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి .ఎస్.వి.ఎల్ నరసింహం, మునగపాటి సంధ్యారాణి పి పాండురంగారావు లక్ష్మి దంపతులు, మానవతా స్వచ్ఛంద సంస్థ జనవారతి ఆర్కా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఏఎన్ఆర్ హెల్డ్ హెల్పింగ్ హాండ్స్, గడ జగ్గారావు పేలహరి ప్రసాద్ కురుమేటి కృష్ణయ్య ఆముదాల వాసుదేవరావు ఎస్ లోకేష్ బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రాఘవరెడ్డి హెల్పింగ్స్ హాండ్స్, తదితరులకు సేవ పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు వారి వెల్లడించారు. అదేవిధంగా స్పెక్ట్ హెూమ్ స్థలదాత సిహెచ్ సూర్యకుమారికి ఆత్మీయ సత్కారం జరుగనున్నట్లు వారు వెల్లడించారు.

## ఆత్మకూరులో కొనసాగుతున్న ధనుర్మాస మహెూత్సవాలు

**మంగళగిరి మేజర్ న్యూస్:**



మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస మహెూత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం వారం 12వ రోజు 12వ పాశురాన్ని త్రిదండి చిన జీయర్ స్వామి వివరించారు. గోదాదేవి అమ్మవారికి అష్టోత్తరం, తీర్థప్రసాద గోష్టి మంగళ శాసనాలతో ఎంతో వైభవంగా నిర్వహించారు. పెనుమాక, కొండపల్లి, సత్యనారాయణ పురం, రావిపాడు, మాదల తదితర ప్రాంతాల నుంచి సుమారు 700 మంది భక్తులు విచ్చేసి గోదా అమ్మవారికి సారె ను సమర్పించగా చిన జీయర్ స్వామి వారికి మంగళశాసనం అందించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస మహెూత్సవాల్లో భాగంగా సాయంకాలం సామూహిక శ్రీలక్ష్మీ పూజ ను చిన జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

## జనవరి 30న విజ్ఞాన్ ఫార్మసీలో

# అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు మాట్లాడుతూ "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ – ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్" అనే అంశంపై మూడు రోజుల పాటు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను "నెక్స్ట్‌జెన్ ఫార్మా కనెక్ట్–2025" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్, గౌరవ అతిథులుగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకట రమణ, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే హాజరవుతారని పేర్కొన్నారు. అదే విధంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి, గౌరవ అతిథులుగా హెదరాబాద్‌లోని బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో%–%ఫౌండర్ డాక్టర్ మానిక్ రెడ్డి పుల్లగుర్ల, హైదరాబాద్‌లోని జెనరా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ శ్రీనివాస్ ఆరుట్ల హాజరవుతారని వెల్లడించారు. ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్, ఫార్మాకో జీనోమిక్స్ అండ్ ప్రెసిషన్ థెరపాటిక్స్, నానోటెక్నాలజీ అండ్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, కంప్యుటేషనల్ టూల్స్ అండ్ ఏఐ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిజైన్, ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్లినికల్ ట్రయల్ డిజైన్స్ ఫర్ ప్రెసిషన్ థెరపాటిక్స్, రోల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఇన్ టార్గెటెడ్ థెరపీ అనే అంశాలపై కూలంకషంగా చర్చిస్తారని పేర్కొన్నారు. బ్రౌచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా శుక్రవారం ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పరిశీలించారు. సిసిటీవి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించి పరికరాలపై ఎక్స్ పైరీ తారీఖును ఎప్పటికప్పుడు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ లో వీవీప్యాట్స్ భద్రపరచిన గోడౌన్ ను ఆర్ డి ఓ కే. శ్రీనివాస రావు తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ షేక్. ఖాజావలి , ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి , అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కృష్ణా రెడ్డి , ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ డి.ఈ ఏ. నాగేశ్వర రావు , ఈ.ఈ విశ్వనాధ రెడ్డి , విద్యుత్ శాఖ ఈఈ ఆంజనేయులు , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బిల్లా సునీల్ , టిడిపి తరపున ఓంకార్ , బిజెపి తరపున చరక కుమార్ గౌడ్ , వైయస్సార్ పార్టీ తరపున అత్తోట జోసఫ్ , బిఎస్పీ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఫిరంగిపురం తహశీల్దార్ జే.ప్రసాద రావు, ఎలెక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## బాబు ష్యూరిటీ అంతా బోగస్... బాదుడు మాత్రం గ్యారెంటీ

### మాజీ మంత్రి విడుదల రజిని







**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన "వైయస్ఆర్ సీపీ పోరుబాట" కార్యక్రమాన్ని చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నిర్వహించారు.పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.పట్టణంతో సహా మూడు మండలాలకు చెందిన నాయకులు,సానుభూతి పరులు,ప్రజలు భారీగా తరలివచ్చారు.ముందుగా చిలకలూరిపేట విద్యుత్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి అక్కడ కొద్ది సేపు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అధికారానికి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని అవసరం ఐతే ఇంకా తగ్గిస్తామని చెప్పి తీరా అధికారానికి వచ్చాక చార్జీల మోత మోగిస్తున్నారని ఎద్దేవా చేశారు.మొత్తం సుమారుగా 15,500 కోట్ల భారాన్ని ప్రజలపై రుద్దారని..ఇది ప్రజలను మోసం చెయ్యడం కాదా అని ప్రశ్నించారు.. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కి గ్యారంటీ అని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లేయించుకున్నారని, ఇప్పుడు ష్యూరిటీ లేదు,భవిష్యత్తుకు గ్యారంటీ లేదని విమర్శించారు.బాబు ష్యూరిటీ అంతా బోగస్ అంటూ ధ్వజమెత్తారు.ఎన్నికల్లో మీరు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వైసీపి డిమాండ్ చేస్తుందన్నారు.కనీసం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలకు కట్టుబడి ఉంటే ప్రజలు హర్షిస్తారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.ప్రజల మీద భారం మోపే ఇలాంటి చర్యలను వైఎస్ఆర్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది... ఇదే కాదు ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలిగినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు..ప్రజల పక్షాన వుండి తాము పోరాటాలు చేస్తూనే వుంటామని మాజీ మంత్రి రజిని తెలిపారు..విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఈ కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని ఈ సందర్భంగా మాజీ మంత్రి డిమాండ్ చేశారు.సూపర్ సిక్స అంటూ అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం..హామీల అమలుపై దృష్టి పెట్టకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం మీద ఎక్కువగా దృష్టి పెట్టారు..ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం మేల్కొని అక్రమ కేసుల గురించి కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలి అనే దానిపై దృష్టి పెడితే బాగుంటుందని తెలిపారు..అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక ఏడీఈ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకటరెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.అమర్
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9985646999

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్:6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్:8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్:9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్:9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్:98489 26300

# యుజిడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**ఆక్రమణ స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే మేమే తలకిస్తాం**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

ప్రజలు తమ స్థానిక సమస్యల పరిష్కారం కోసం అందించే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమస్యను సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీల్లో నల్లచెరువు బొమ్మల సెంటర్, బుడంపాడు ఎస్టీ కాలనీ, ఆర్టీసి కాలనీ, ఇన్నర్ రింగ్ రోడ్ లోని గాయత్రి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అర్జీదారులతో మాట్లాడి, సమస్యపై చర్చించి, పరిష్కార చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత నల్లచెరువు బొమ్మల సెంటర్ లో అర్జీ అందించిన ప్రాంతాన్ని పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించి, రోడ్ కేటాయింపు ప్రాంత ఆక్రమణదారులకు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వాలని, గడువు అనంతరం తొలగించుకోని ఆక్రమణలను పట్టణ ప్రణాళిక దళం ద్వారా తొలగించాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఇతరులకు ఆటంకం కల్గించే చర్యలుకు పాల్పడవద్దని సూచించారు. బుడంపాడు ఎస్టీ కాలనీని పరిశీలించి, సదరు ప్రాంతంలో యుజిడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, యుజిడి వలన కాలనీలో పలు సమస్యలు తీరుతాయని స్థానికులకు వివరించగా వారు అందుకు అంగీకారం తెలిపారు. స్థానికులు రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కమిషనర్ ని కోరగా వెంటనే ఆయా పనులకు సంబందించిన అంచనాలను సిద్దం చేసి, తమ అనుమతి కోసం పంపాలని ఏఈని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్ లోని గాయత్రి నగర్ లో పారిశుధ్యం, డ్రైనేజి సమస్యలపై స్థానికుల అర్జీ మేరకు సదరు ప్రాంతాన్ని పరిశీలించి, ఆయా ప్రాంతాలు శివారు ప్రాంతాలుగా ఉండడం వలన ప్రాధాన్యత క్రమంలో అబివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. తక్షణం డ్రైనేజి నిల్వకుండా కచ్చా డ్రైన్ ఏర్పాటు చేయాలని ఏఈని ఆదేశించారు. గాయత్రి నగర్ పార్క్ ని పరిశీలించి, పార్క్ ని స్థానిక పార్క్ అభివృద్ధి కమిటి పార్క్ ని ఎంతో ఆదర్శవంతంగా నిర్వహిస్తుందని, పార్క్ లో కమిటి సభ్యుల సూచనల మేరకు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు మధుసూధనరావు, రమేష్ బాబు, సతీష్ కుమార్, డిసిపి చంద్రశేఖర్, టిపిఎస్ లక్ష్మణస్వామి, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# హెలిఫ్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

ఈ నెల 31 న పింఛన్ల పంపిణీ కార్యక్రమం కి ముఖ్య మంత్రి పల్నాడు జిల్లా పర్యటనకు సంబంధించి నరసరావు పేట మండలం ఎల్లమంద గ్రామంలో హెలిప్యాడ్, సభాస్థలిని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు. శుక్రవారం పరిశీలించారు.

# సచివాలయాల్లో షెడ్యూల్ కులాల జాబితా ప్రదర్శన

**జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయండి తహసీల్దార్ భవాని శంకర్.**



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన షెడ్యూల్ కులాల వారి కుల సర్వే జాబితా వివరాలను అన్ని సచివాలయాలలో 26 న ప్రచురించామని మండల తహసిల్దార్ భవాని శంకర్ తెలిపారు. ఈ జాబితాలో నమోదు అయిన షెడ్యూల్ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ సంబంధిత జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్థానిక విఆర్ఓ కు లేదా పంచాయతీ కార్యదర్శి కి అభ్యంతరాలను ఈనెల 31 లోగా అందించాలన్నారు. సంబంధిత అభ్యంతరాలను ది వచ్చే ఏడాది జనవరి 6వ తేదీ వరకు వరకు సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ లాగిన్ లో ఆన్లైన్లో నమోదు చేసి వీఆర్వో, పంచాయితీ కార్యదర్శి వారిచే పరిశీల చేయిస్తామన్నారు. నమోదు చేసిన అభ్యంతరాలన్నీ విచారణ చేసిన తదుపరి తుది జాబితా జనవరి 10వ తేదీన సంబంధిత సచివాలయాల్లో ప్రచురిస్థామన్నారు. .కావున జాబితా లో నమోదు అయ్యి ఉన్న షెడ్యూల్ కులాలకు చెందిన వారు వారి యొక్క వివరాలను మీ గ్రామ సచివాలయాలను సందర్శించి అక్కడ ప్రచురింపబడిన జాబితాలను పరిశీలించుకోవాలన్నారు. ఒకవేళ మీ యొక్క వివరాలు ఏమైనా తప్పు ఉన్న ఎడల సంభందిత వీఆర్వో/పంచాయితీ కార్యదర్శి వారికి నిర్ణీత కాల వ్యవధి ప్రకారం మీ యొక్క అభ్యంతరాలను తగు ఆధారాలతో అందజేయాలని కోరారు..

# ఇరుకుపాలెం రెవిన్యూ గ్రామసభలో 39 అర్జీల స్వీకరణ



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలో ఇరుకుపాలెం గ్రామంలో జరిగిన రెవిన్యూ గ్రామసభలో 39 అర్జీలు స్వీకరించామని తహసీల్దార్ భవాని శంకర్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ సభలతో ప్రభుత్వ యంత్రాంగం మీ చెంతకు వచ్చిందని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది మంచి అవకాశం అన్నారు. చిన్నచిన్న కుటుంబ వివాదాలు తోనే అధికంగా సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకుంటే సామరస్య పూర్వకంగా పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసాద్, ఇతర అధికారులు, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

ఈనెల 31న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గం రానున్నారు. శుక్రవారం సీఎం ఏర్పాట్లకు సంబంధించి నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు జిల్లా అధికారులు కలిసి సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమ స్థలి,ప్రాంగణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు.ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాట్ల పై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

# కెసిపి సంస్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణ దత్తు జయంతోత్సవం

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : కెసిపి స్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణ దత్తు 87వ జయంతి స్థానిక కెసిపి ప్లాంట్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ముందుగా ప్లాంటు సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ లక్ష్మణ దత్తు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జివెం వెంకటరమణ మాట్లాడుతూ కెసిపి సంస్థల అభివృద్ధికి లక్ష్మణ దత్తు చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్మికు ల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1989లో యాజమాన్య రత్న బిరుదును బహుకరించిందన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్యను స్థాపించి తెలుగు బాష అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి లక్ష్మణ దత్తు అని అన్నారు. క్వాలిటీతో కూడిన ప్రోడక్ట్ ను అందించడంతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. మాచర్ల ప్రాంతం మరియు పరిసర ప్రాంతాలకు ఆయన ఆధ్వర్యంలో మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. అంతేగాక



మాచర్ల పట్టణ వాసులకు మంచినీటి ఎద్దడిని తీర్చేందుకు కెసిపి క్యారీని, సెంటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ స్థాపించుటకు స్థలాలను ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

వెనుకబడిన పల్నాడు అభివృద్ధి కోసం ఆనాటి ప్రభుత్వం చేపట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి, నాణ్యమైన సిమెంటును అందించి సాగర్ ప్రాజెక్టు మరియు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణమునకు కెసిపి సంస్థ దోహద పడినట్లు ఆయన తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలోను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు ద్వారా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. లక్ష్మణ దత్తు జన్మదిన రోజున క్వాలిటీ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కె.రామ కోటేశ్వరరావు, కె.ఆనంద రెడ్డి, బి. శ్రీనివాసరావు, హెచ్.ఆర్ మేనేజర్ జి. శ్రీనివాసరావు, ఎస్ ప్రసాద్, జీవి నాగేశ్వరరావు, ఎం శేషం రాజు, ఎం అమరలింగాచారి, ఏ చంద్రశేఖర్, ఆదిశేషు, జి శ్రీనివాసరావు, వి ఆనందరావు, డి ఏడుకొండలు యూనియన్ నాయకులు శివయ్య, నారాయణ, శ్రీనివాసరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే నాగ సాయి ఖలీల్ బార్, రెస్టారెంట్ ప్రారంభోత్సవం




మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ సాగర్ రోడ్ నందు శ్రీ నాగ సాయి ఖలీల్ బార్ అండ్ రెస్టారెంట్ నేడు ఘనంగా ప్రారంభిస్తున్నా మని, ఈ ప్రారంభోత్సవానికి టిడిపి ముఖ్య నాయకులు, మా శ్రేయోభిలాషులు హాజరవుతారని రెస్టారెంట్ ప్రోప్రైటర్ గోపిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ గతంలో నెహ్రూ నగర్ లో ఖలీల్ బార్ అండ్ రెస్టారెంట్ ను విజయవంతంగా నడిపానని అలాగే ఆ అనుభవంతోనే ఇప్పుడు కూడా ఈ రెస్టారెంట్ ను ప్రారంభించానని అన్నారు. ముఖ్యంగా మా బార్ అండ్ రెస్టారెంట్ నందు అన్ని రకాల బ్రాండ్స్ మద్యంతో పాటు రుచికరమైన అన్ని రకాల నాన్ వెజ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. బిర్యానీ, చికెన్ ఐటమ్స్, మటన్ ఐటమ్స్ ఎంతో టేస్టీగా చేసే అనుభవం కలిగిన వంటవారిని ప్రత్యేకంగా మా రెస్టారెంట్ కి తీసుకువచ్చామన్నారు. మాచర్ల పట్టణ, పరిసర గ్రామ ప్రజలు మా రెస్టారెంట్ కి విచ్చేసి రుచిని ఆస్వాదించాలని కోరారు.

# సంగం జాగర్లమూడి ప్లాంట్ నుండి అదనంగా నీటిని తీసుకోవాలి

## - ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు - కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** వేసవిలో గుంటూరు నగరంలో త్రాగునీటి సరఫరాలో సమస్యలు లేకుండా సంగం జాగర్లమూడి ప్లాంట్ నుండి అదనంగా నీటిని వినియోగించుకోవడానికి తగిన కార్యాచరణ సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ సంగం జాగర్లమూడి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత జాగర్లమూడి ప్లాంట్ నుండి ఎంత నీరు సరఫరా జరుగుతుంది, ట్రీట్మెంట్, క్లోరినేషన్, ఫిల్టర్ బెడ్స్ వంటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ, వేసవిలో గుంటూరు నగరానికి సరిపడా త్రాగునీరు సరఫరా చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్లాంట్ లో ఏమైనా మరమత్తులు ఉన్నాయో పరిశీలించి, యుద్ధప్రాతిపదికన చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని పరిశీలించి, స్టోరేజ్ కెపాసిటి తెలుసుకొని ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ల్యాబ్ లో నీటి నాణ్యతను పరిశీలించి, శ్యాంపిల్స్ ని నిర్దేశిత ప్రమాణాల మేరకు పరిశీలించాలని, ప్రతి రోజు శ్యాంపిల్స్ ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పర్యటనలో యస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈ హనీఫ్, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎర్రజెండా ఆశయసాధనకు ముస్తఫా చేసిన సేవలు ఎనలేనివి

**క్రోసూరు, మేజర్ న్యూస్**

ఎర్రజెండా తుది ఆశయ సాధన కోసం పనిచేసిన క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు ముస్తఫా అని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి జి విజయకుమార్ అన్నారు. క్రోసూరు సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ షేక్ ముస్తఫా సంతాప సభ శుక్రవారం ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ నాయకులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ముందుగా కామ్రేడ్ ముస్తఫా చిత్రపటానికి జిల్లా కార్యదర్శి జి విజయకుమార్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జి.విజయ కుమార్ మాట్లాడుతూ బయట రాజకీయ పార్టీల నుండి వచ్చే ప్రలోభాలకు లొంగకుండా , ఏ రోజుకారోజు ఏ రాజకీయ పార్టీల జెండాల క్రిందకి మారిపోతారో తెలియని ప్రస్తుతరోజుల్లో, ఏమీ ఆశించకుండా నా వంతు ప్రజలకు ఉపయోగపడాలనే ఆశయంతో జీవితంలో చివరి వరకు యర్రజెండా క్రింద ఆ పేరు చెప్పుకొని జీవించడం గొప్ప విషయమని అన్నారు. పాలకులు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతూ స్వార్ధ రాజకీయాల నడుపుతున్న కాలములో ముస్తఫా మరణం తీరని లోటు అని ఆయన గుర్తు చేశారు.



ఈ సందర్భంగా ఆవుల ఆంజనేయులు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలు పైగా సిపిఎం పార్టీలో పనిచేస్తున్నాడని, చదువు లేనప్పటికీ , పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినప్పటికి , తన వంతు సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసెందుకు అహర్నిశం కష్ట పడ్డారని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీలో పని చేసే కార్యకర్తల్లో ఒకరైన ముస్తఫా గారు చనిపోయినప్పుడు దాదాపు 65 వేల పైచిలుకు జనాభా కలిగినటువంటి ఈ క్రోసూరు మండల కేంద్రంలోని 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంటున్న ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం ఎమర్జెన్సీ కోసం ఒక ఆక్సిజన్ సిలిండర్ సదుపాయం కూడా లేదంటే పాలకుల డోలతనం తెలుస్తుందని అన్నారు.

# గత వైసిపి ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయంకు వెలగపూడి హత్య కేసే నిదర్శనం.

## సమగ్ర విచారణ జరపకుండా అమాయకులను హత్య కేసులో ఇరికించారు. మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్




**మంగళగిరి, మేజర్ న్యూస్:**

గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో దళితులకు ఎంత దుర్మార్గం, అన్యాయం చేసిందో ఒక వెలగపూడి హత్య ఘటనే నిదర్శనం అని మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. తుళ్లురు మండలం వెలగపూడిలో 27 డిసెంబర్ 2020 న జరిగిన మెండెం మరియమ్మ హత్య కేసులో 34 మంది నిందితులను శుక్రవారం తుళ్లురు పోలీసులు ఆరెస్ట్ చేసి మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. వెలగపూడి కి చెందిన నిందితులు, వారి బంధువులు భారీ సంఖ్యలో మంగళగిరి కోర్టు వద్దకు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మాణిక్యవరప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ గత 5 సంవత్సరాల క్రిత్రం వెలగపూడి జరిగిన హత్య దురదృష్టకర సంఘటన అన్నారు. ఈ హత్య కేసులో దళితులందరిని నిందితులుగా చేర్చారని వారిలో చాలా మంది అమాయకపు, జరుగుబాటులేని రోజు వారి కూలీలు, వృద్ధులే ఉన్నారు అన్నారు. వైసిపి ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయంకు నిదర్శనం ఈ హత్య కేసే అన్నారు. ఐదేళ్లు హత్య కేసు విచారణ చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ముప్పై సంవత్సరాలు ఆధికారంలో మేమే ఉంటాము అనే అతి తెలివి దుర్మార్గపు ఆలోచనతో ఈ కేసులు ఏమి చేయవని పేదవారిని మభ్యపెట్టి ఈ స్థితికి తీసుకువచ్చారు అన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగిందని, వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇచ్చారన్నారు. హత్య కేసు విచారణ సక్రమంగా విచారించకుండా ఆక్రమంగా హత్యకేసులో అమాయకులను ఇరికించటాన్ని డొక్కా మాణిక్యవరప్రసాద్ తీవ్రంగా ఖండించారు.

# నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు బోర్డు వారు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ మేజర్మెంట్ పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సి పరీక్షలను పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఈ నెల 30 నుండి 22.01.2025 వ తేది వరకు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు వారికి కేటాయించిన నిర్ణీత సమయాలలో అనగా ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నకు చేరుకుని ఈ చదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. గుంటూరు జిల్లాలో మొత్తం 9084 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించగా వారిలో 7483 మంది పురుషులు, 1601 మంది స్త్రీలు పాల్గొననున్నట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే గుంటూరు జిల్లా పోలీస్ తరపున చేసినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసు రిక్రూట్మెంట్ కి సంబంధించి విధి నిర్వహణలో పాల్గొననున్న పోలీసు అధికారులు, సిబ్బందితో విధి విధానాలు, పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రణాళికా బద్ధంగా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించేలా దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు. సర్టిఫికెట్ల



వెరిఫికేషన్ మొదలు, బయోమెట్రిక్ ఆథెంటికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు(ఛాతీ, ఎత్తు), ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు(1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ ), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్ఫిట్స్, లోకల్ స్టేటస్), రిజల్ట్ కౌంటర్ వరకు ప్రతి స్థాయిలో సమగ్రంగా విధులు నిర్వర్తించేలా పోలీస్ అధికారులు, సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. దేహ దారుడ్య పరీక్షలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నమన్నారు. పరీక్షలు నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వైద్యపరమైన అంశాలలో పటిష్టమైనటు వంటి చర్యలతో పాటు అంబులెన్స్ ను ఏర్పాటు చేశమన్నారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి రాగానే సూచిక బోర్డుల ఆధారంగా అవసరమైన పరీక్షలకు వెళ్లాలన్నారు.

### దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు సూచనలు...

దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా ఈ క్రింది తెలిపిన ఒరిజినల్ సర్టిఫికేట్ లతో పాటు ఒక సెట్ అటెస్టడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా సమర్పించవసినదిగా తెలియచేయడమైనది. ఒరిజినల్ సర్టిఫికట్ లు సమర్పించనిచో అభ్యర్దిత్వం తిరస్కరించబడుతుందన్నారు. అభ్యర్థుల ఎస్ఎస్ స్సి, ఇంటెర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ లు, డిగ్రీ మార్క్స్ లిస్ట్, ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సెర్టిఫికేట్ లు, ఇటీవల తీసుకున్న కుల ధృవీకరణ పత్రము. కమ్యునిటీ సర్టిఫికేట్(6 నెలలలోపు తీసుకుని ఉండాలి) తీసుకుని రావాలన్నారు.

### అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దు...

. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ప్రచారం చేసే వారి సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసు వారికి తెలియ చేసిన యెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ సూచించారు.